01ATP17F_01ATP17F.qxd 17-09-2023 PM 10:51 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
సోమవారం 18 సెప్టెంబర్ 2023 పేజీలు : 04

# జిల్లా ఎస్పీగా అన్బురాజన్ బాధ్యతలు స్వీకరణ



ఎస్పీగా బాధ్యతలు స్వీకరిస్తున్న అన్బురాజన్

**అనంతపురం, సెప్టెంబరు 17, ప్రభాతవార్త ప్రతినిధి**

అనంతపురం జిల్లా ఎస్పీగా ఆదివారం డిపివోలోని తన ఛాంబరులో కెకెఎన్ అన్బురాజన్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇక నుంచి గ్రామ సచివాలయాల్లో సైతం ప్రతి సోమవారం స్పందన కార్యక్రమం జరుగుతుందన్నారు. సచివాలయాల్లోని మహిళా పోలీసులకు పిటీషన్లు అందజేయవచ్చునని తెలిపారు. తనకు జిల్లా ఎస్పీగా అవకాశం ఇచ్చిన ముఖ్యమంత్రి జగన్, డిజిపి కె.వి. రాజేంద్రనాథ్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా ప్రజలు సమస్యలు ఏవైన ఉంటే తన ఫోన్ నెంబరు 9440796800కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని కోరారు. వెంటనే స్పందించి బాధ్యతాయుతంగా సేవలు అందిస్తామన్నారు. వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని అన్నారు. మహిళా సమస్యలను ప్రాధాన్యతగా తీసుకుని పరిష్కారం చూపుతామని అన్నారు. పోలీసు రిలేటెడ్ కాకుండా ఇతర సమస్యలు ఏవైన పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. జిల్లా కేంద్రంతో పాటు అన్ని మున్సిపల్ పట్టణాలలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా దృష్టి సారిస్తామని చెప్పారు. బ్లూకోల్ట్స్, రక్షక్, కమాండ్ కంట్రోల్ విభాగాలను బలోపేతం చేసి జరుగుతున్న దొంగతనాలను నియంత్రించే దిశగా పని చేస్తామన్నారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు వాహనాల తనిఖీ, బ్యారికేడ్లు, సైన్‌బోర్డులు ఏర్పాటు చేస్తామన్నారు. జిల్లా ప్రజలు కూడా తమకు అన్ని విధాలా సహకరించాలన్నారు. ప్రతి సోమవారం జిల్లాలలోని అన్ని పోలీసు కార్యాలయాలు, పోలీసుస్టేషన్లతో పాటు అన్ని గ్రామ సచివాలయాల్లోను స్పందన కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. మహిళా పోలీసులకు పిటీషన్లు అందజేయవచ్చునని అన్నారు.



పోలీసు అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ



సమావేశానికి హాజరైన జిల్లాలోని డీఎస్పీలు, సిఐలు, ఎస్ఐలు, పోలీసు అధికారులు

వీడియో కాన్ఫరెన్స్ ద్వారా స్వీకరించి పరిష్కారం చూపుతామన్నారు. స్పందన విభాగం ఫోన్ నెంబరు 9392926803కు కూడా సమస్యలు తెలియజేవచ్చునని తెలిపారు. రౌడీషీటర్లు, హిస్టరీషీటర్లపై నిరంతరం నిఘా ఉంటుందన్నారు. ఏవైన నేరాలలో పాల్గొన్నా, బాడిలీ అఫెన్స్‌లో పాల్గొని ఇంకో నేరానికి ఒడిగడితే పిడి యాక్టు, జిల్లా బహిష్కరణ తదితర చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మట్కా, పేకాట, పిడిఎస్ తదితర చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ తరుచూ రిపీటెడ్ అఫెండర్‌లు అయితే పీడి యాక్టు బహిష్కలు తదితర చ ర్యలు తీసుకుంటామని అఆన్నరు. పోలీసు సిబ్బంది ఎక్కడైన అవినీతికి పాల్పడితే చర్యలు తప్పవన్నారు. ఆధారాలు ఉంటే సస్పెన్షన్ కూడా ఉంటాయన్నారు. ప్రజలు చురుకుగా ఉంటూ ఎవరైన అవినీతికి పాల్పడుతుంటే తనకు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని కోరారు. పోలీసులు, మీడియా మంచి సమన్వయంతో పని చేద్దామని, ప్రజాసమస్యల పరిష్కారానికి అందరం కృషి చేద్దామని కోకరారు.

**ఎస్పీని కలిసిన జిల్లా పోలీసు అధికారులు... :** నూతన ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన కెకెఎన్ అన్బురాజన్‌ను జిల్లాలోని పోలీసు అధికారులు కలిశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఆర్.విజయభాస్కర్‌రెడ్డి, జి.రామకృష్ణ, ఏ.హనుమంతు, డీఎస్పీలు బి.శ్రీనివాసులు, సిఎం గంగయ్య, యు.నరసింగప్ప, జి.ప్రసాదరెడ్డి, బి.వి.శివారెడ్డి, ఎస్పీ సిఐలు జాకీర్ హుసేన్, ఇందిర, డీసీఆర్బీ విశ్వనాథ్‌చౌదరి, లీగల్ అడ్వయిజర్ విష్ణువర్ధన్‌రెడ్డి, ఎస్పీ సిసి అంజనేయప్రసాద్, జిల్లాలోని సిఐలు, ఎస్ఐలు, పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు త్రిలోక్‌నాథ్, సుధాకర్‌రెడ్డి, తేజ్‌పాల్, గాండ్ల హరినాథ్, శ్రీనివాసులునాయుడు, శివ, ప్రసాద్, సరోజ, తదితరులు పాల్గొన్నారు.

**జిల్లా ప్రజలకు వినాయకచవితి శుభాకాంక్షలు.. :** వినాయక చవితి సందర్భంగా జిల్లా ప్రజలకు ఎస్పీ కెకెఎన్ అన్బురాజన్ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా ప్రజలందరికీ సకల శుభాలు కలగాలని, అందరి జీవితాలలో కష్టాలు తొలగిపోయి విజయాలు సిద్ధించాలని ఆకాక్షించారు. వినాయక చవితి వేడుకలు, గణేష్ నిమజ్జనం కార్యక్రమాలు ప్రశాంతంగాను, ఆనందంగాను నిర్వహించుకోవాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు.

**సమిష్టిగా పని చేద్దాం... ప్రజలకు మెరుగైన సేవలు అందిద్దాం... జిల్లా ఎస్పీ కెకెఎన్ అన్బురాజన్**

జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం జిల్లాలోని అదనపు ఎస్పీలు, డీఎస్పీలు, సిఐలు తదితర పోలీసు అధికారులతో స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో ఆదివారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఇజిల్లాలో పారదర్శక, నిష్పక్షపాత పోలీసింగ్, ప్రజల సమస్యల పరిష్కార కృషిపై దిశా నిర్దేశం చేశారు. రోడ్డు ప్రమాదాలు, బాడిలీ అఫెన్స్‌లు, దొంగతనాలు, ప్రధాన్యతగా గుర్తించి నివారించాలన్నారు. జిల్లాలో మట్కా, పేకాట ఉండకూడదన్నారు. ముఖ్యంగా సిబ్బంది అవినీతికి దూరంగా ఉండాలన్నారు. కీలక కేసులను గుర్తించి వాటిని ప్రాధాన్యత క్రమంలో వేగవంతంగా ట్రయిల్స్ జరిపించి నిందితులకు శిక్షలు పడేలా కృషి చేయాలన్నారు. డయల్ 100కు వచ్చే కాల్స్ పై వేగవంతంగా స్పందన ఉండాలన్నారు. నిర్ణీత సమయంలో నేర స్థలానికి చేరుకుని బాధితులకు ఊరట కల్పించాలన్నారు. బ్లూకోల్ట్స్, రక్షక్, కమాండ్ కంట్రోల్ సమర్థవంతంగా పని చేయాలన్నారు. జిల్లాలోని అన్ని పోలీసుస్టేషననడుల సందర్శిస్తానని, రౌడీషీటర్లు, హిస్టరీ షీటర్లు, గంజాయి కేసుల్లోఇన నిందితుల జాబితా సిద్ధం చేసి ఉంచుకోవాలనానఒనరు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు ఆర్.విజయభాస్కర్‌రెడ్డి, జి.రామకృష్ణ, ఏ.హనుమంతు, డీఎస్పీలు శ్రీనివాసులు, సిఎం గంగయ్య, యు.నరసింగప్ప, ప్రసాదరెడ్డి, శివారెడ్డి, జిల్లాలోని సిఐలు, ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రజలకు వినాయకచవితి శుభాకాంక్షలు

## - జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

**అనంతపురం కలెక్టరేట్, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త**

జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి జిల్లా ప్రజలకు వినాయకచవితి శుభాకాంక్షలు తెలియచేశారు. భాద్రపద మాసంలో వచ్చే శుక్లపక్ష చవితిని వినాయకచవితిగా జరుపుకుంటారన్నారు. సకల విఘ్నాలను తొలగించే దేవదేవుడు విఘ్నేశ్వరుడని అందుకే ఏ పూజ చేయాలన్నా తొలి పూజను ఆయనకే చేస్తారన్నారు. మనం చేసే మంచి పనులకు ఎలాంటి విఘ్నాలు ఎదురుకాకుండా వుండేందుకు వినాయకుడిని పూజించాలన్నారు. ఆ విఘ్నాధిపతి అనుగ్రహంతో ప్రతి ఒక్కరికి క్షేమం, స్థైర్య, ఆయురారోగ్యాలు సిద్ధించాలని, సుఖసంతోషాలు చేకూర్చాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానన్నారు. వినాయకచవితి సందర్భంగా మట్టి వినాయకున్ని పూజించాలని పర్యావరణాన్ని పరిరక్షించాలన్నారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారీస్ విగ్రహాల వాడకం నిషేధించబడిందని మరియు పిఒపిలో హానికరమైన రసాయనాలు నీటి కాలుష్యానికి దారితీస్తాయని, నీటి వనరుల కాలుష్యాన్ని నివారించడానికి పర్యావరణ అనుకూలమైన గణేష్ విగ్రహాలను మాత్రమే ఉపయోగించాలన్నారు. ఈ వినాయకచవితి పర్వదినం ప్రతి ఒక్కరికి విఘ్నాలను తొలగించి సంతోషాన్ని, ఆనందాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు. వినాయకచవితి వేడుకలు, నిమజ్జనం కార్యక్రమాలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలని కలెక్టర్ సూచించారు.



జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

# జిల్లా ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు



ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

**శింగనమల, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త**

జిల్లా వ్యాప్తంగా వినాయక చవితిని పురస్కరించుకుని ప్రజలందరికీ ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరికీ సకల శుభాలు కలగాలని, అందరి జీవితాల్లో విఘ్నాలు తొలగి పోయి విజయాలు సిద్ధించాలని దీవించారు. గణనాథుని ఆశీస్సులతో నియోజకవర్గంలోని ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో అభివృద్ధిలో ముందు అడుగు వేయాలని, ఆమె అభిలాషించారు. వినాయక చవితి వేడుకలు, గణేష్ నిమజ్జన వేడుకలు సంతోషంగా, ప్రశాంతంగా నిర్వహించుకోవాలని ఆమె ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# మట్టివినాయకున్ని పూజించి పర్యావరణాన్ని పరిరక్షించండి

## - జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు



జిల్లాకలెక్టర్ పి.అరుణ్‌బాబు

**పుట్టపర్తిరూరల్, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త**

ప్రజలు ఆనందోత్సాహాల మధ్య పర్యావరణ హితమైన మట్టివినాయక ప్రతిమలను పూజించి పర్యావరణాన్ని పరిరక్షించాలని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ పి. అరుణ్ బాబు పిలుపునిచ్చారు. ఈ మేరకు భాద్రపద మాసంలో వచ్చే శ్లుపక్ష చవితిని వినాయకచవితి పండు శుభాకాంక్షలను తెలియజేస్తూ విడుదల చేసిన ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రజలకు ఎలాంటి విఘ్నాలు ఎదురుకాకుండా వినాయకుని కృప ప్రతి ఒక్కరిపై ఉండాలని, ప్రతి ఒక్కరికి క్షేమ, అష్టఅయిశ్వర్యాలు సిద్ధించాలని ఆకాంక్షించారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ (పిఒపి) ద్వారా చేసే విగ్రహాల వాడకంను నిషేధించడం జరిగిందని, అందులో హానికరమైన రసాయనాలు ఉండడం వల్ల నీటి కాలుష్యానికి దారితీస్తాయని, దీనిని నివారించడానికి పర్యావరణ అనుకూల గణేష్ విగ్రహహాలను మాత్రమే ఉపయోగించాలని కోరారు.

# జైలు నుంచి కడిగిన ముత్యంలా బయటకు వస్తారు

## - రాజకీయ కక్షతోనే వైసీపీ మిమ్మల్ని ఇబ్బంది పెడుతోంది - టిడిపి అధినేత చంద్రబాబుకు మాజీ మంత్రి కాలవ బహిరంగ లేఖ



లేఖను చూపుతున్న మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు

**అనంతపురం, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త బ్యూరో**

టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడుకు టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు ఆదివారం ఒక లేఖ రాశారు. ఆ లేఖను బహిరంగంగా పత్రికలకు విడుదల చేశారు. ఆ లేఖ ఇలా ఉంది. నిజాయితీ అనే నిప్పు కనికకు అవినీతి చెదను అంటించాలనుకుంటున్న రాజకీయ అసురమూక కుట్ర ఫలితంగా మీరు జైలుపాలయ్యారు. వేలాది మందికి ఉపాధి అవకాశాలు కల్పించిన ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థలో అవినీతి లేకపోయినా మీపై ఎలాంటి ఆధారాలు లభించకున్నా, కేవలం రాజకీయ కక్షతో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మిమ్మల్ని కటకటాలపాలు చేసిన వైనాన్ని అన్ని వర్గాల ప్రజలు అర్థం చేసుకుంటున్నారన్నారు. సాధారణంగా ప్రభుత్వ సొమ్ము సగమో అంతకన్నా తక్కువ మొత్తమో లక్ష్యసిద్ధికి వినియోగమవు తుంటుంది. అలా క ఆకుండా మొత్తం ఖర్చులో 10 శాతం మాత్రమే ప్రభుత్వ వెచ్చిస్తే, మిగతా 90 శాతాన్ని ప్రైవేట్ సంస్థలు బనాయించడం స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాల్లోనే చూస్తున్నాం. అతి తక్కువ ఖర్చుతో మూడు లక్షలమందికి ఇప్పటికే శిక్షణ ఇవ్వడంతోపాటు అంతర్జాతీయ ప్రమాణాలు కలిగిన స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రాలు మరింత మంది నిపుణతకు పదును పెట్టేందుకు సిద్ధంగా ఉన్నాయి. వాటిని సద్వినియోగం చేసుకోవాల్సిన జగన్ సర్కార్ నిరుద్యోగుల భవితవ్యాన్ని భేఖాతరు చేస్తుండటం దురదృష్టకరం. 1995-2004 మధ్య అవిభక్త ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సుదీర్ఘ కాలం అద్వితీయ సేవల ఒదించిన మీరు హైదరాబాద్ ముఖచిత్రన్నే మార్చారన్నారు. శతాబ్దాల చరిత్ర కలిగిన హైదరాబాద్ అంటే గుర్తొచ్చే ఛార్మినార్ స్థానంలో 2004 తరువాత మీ కలల సౌధం సైబర్ టవర్స్ చేరడం అద్వితీయం. ఇప్పుడు హైదరాబాద్ అంటే అందరూ మీరు నిర్మించిన సైబర్ టవర్‌నే మననం చేసుకుంటున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఆర్థిక సంస్కరణలను మానవీయకోణంలో అమలు చేసిన మీరు అద్భుతాలు సాధించారు. సాంకేతిక విద్యకు పెద్ద పీట వేస్తూ మీ కృషితో ఏర్పాటైన వందలాది ఇంజినీరింగ్ కళాశాలలు ప్రపంచ దేశాల అవసరాలకు ధీటుగా ఐటి మేధావులను తయారు చేసే కృషిలో వాటికి నిమగ్నమై ఉన్నాయి. విభజిత ఆంధ్రప్రదేశ్ బాలారిష్టాలు నుంచి గట్టెక్కడానికి 2014 ద్వితీయార్థ: నుంచి మీరు తీసుకున్న అద్వితీయ నిర్ణయాల వల్ల రెండంకెల వృద్ధిరేటును సాధించగలిగే స్థాయికి ఎదిగింది. అంతర్జాతీయ ప్రమాణాలతో అమరావతి నిర్మాణానికి మీరు రచించిన ప్రణాళిక ప్రపంచాన్ని అబ్బురపరిచింది. రైతుల నుంచి 33 వేల ఎకరాల బూమిని సేకరించి నామమాత్రపు ప్రభుత్వ ఖర్చుతో లక్షల కోట్ల సంపదను సృష్టించాలనుకున్న మీ దార్శనికత ఆమోఘం. అన్ని సక్రమంగా జరిగి మీరే ముఖ్యమంత్రిగా కొనసాగి ఉంటే, దేశం గర్వించే, ప్రపంచం మెచ్చే రాజధాని అమరావతి కళ్లముందు ఈపాటికే ఆవిష్కృతమై ఉండేదన్నారు. ఆంధ్రుల జీవనాడి పోలవరం సాకారమవడంతోపాటు రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులు పూర్తయి కరువునేల సస్యశ్యామలమయ్యేది. ఎన్నో పేరెన్నికగన్న సంస్థలు, పరిశ్రమలు నవ్యాంధ్రలో కొలువుతీరి ఉండేవి. ఈ రాష్ట్ర ప్రజల దురదృష్టం కొద్ది దేశంలోనే అత్యంత అవినీతిపరుడైన జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావడంతో ప్రజాస్వామ్యానికి పెనుప్రమాదం దాపురించింది. ప్రజా వేదిక కూల్చివేతతో ప్రారంభమైన విధ్వంసం నేటికీ కొనసాగుతూనే ఉంది. వ్యవస్థలను నాశనం చేసి తాడేదార్లకు పెద్దపీట వేసి జగన్ సాగిస్తున్న అరాచక పాలన ఈ రాష్ట్రాన్ని 20 ఏళ్లు కోలుకోకుండా చేసింది. ఉద్యోగులు, నిరుద్యోగులు, రైతులు, మహిళలు, యువకులు, బడుగులు, దళితులు, ఒకరేమిటి అన్ని వర్గాల వారు వైకాపా నయవంచనకు గురయ్యారని, మోసపోయి లబోదిబోమంటున్నారు. ఈ గండాల నుంచి, అరాచకాల నుంచి ఆంధ్ర ప్రదేశ్‌ను గట్టెక్కించగల సర్వసమర్థులు చంద్రబాబేనని సర్వజనులు ముక్తకంఠంతో తమ నిశ్చితాభిప్రాయాన్ని వినిపిస్తున్నారు. చంద్రబాబునాయుడు ఏ తప్పు చేయలేదని మనసారా విశ్వసిస్తున్నందువల్లే, విదేశాల్లో సైతం బాబుతో నేను అంటూ వేలాది మంది పోరాడుతున్నారన్నారు. ఒక నాయకుడిపైన విశ్వవ్యాప్తంగా ఇన్ని లక్షలమందికి అచంచలమైన విశ్వాసం, అపరిమితమైన అభిమానం ఉండడం చాలా అరుదు. అలాంటి అరుదైన నాయకుడి అడుగు జాడల్లో పయణిస్తున్నందుకు అనుక్షణం మేము గర్వపడుతున్నాం. వైకాపా ముష్కర మూకల కుట్రల నుంచి త్వరగా బయటపడి కడిగిన ముత్యంలా రాజమండ్రి కారాగారం నుంచి మీరు బయటకొచ్చే క్షణం కోసం మేమంతా ఆతృతగా ఎదురు చూస్తున్నామని, ఇప్పటికీ ఎప్పటికీ మీతోనే మా ప్రయాణమని చాటుతూ.. మీ లాంటి అరుదైన వ్యక్తిత్వం ఉన్న నాయకుడు మాకు దొరకడం మా అదృష్టంగా భావిస్తూ మీ రాక కోసమై ఎదురు చూస్తున్నాము..










# చేతి వృత్తిదారుల అభ్యున్నతికి కృషి చేసిన విశ్వకర్మ యోగి



విశ్వకర్మ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే అనంత

**అనంతపురం సిటీ, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త**

చేతి వృత్తిదారుల అభివృద్ధి కోసం విశ్వకర్మ యోగి చేసిన కృషి ఎంతో గొప్పదని, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఆయన విశ్మకర్త జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విశ్మకర్మవల్లే చేతి వృత్తులు అభి వృద్ధి చెందాయన్నారు. కత్తి, సుత్తి, కొడవలి లాంటి చేతి వృత్తి పరికరాలు విశ్వకర్మ తయారు చేశారని, ఎన్న దేవతా విగ్రహాలకు రూపాన్ని ప్రపంచానికి విశ్వకర్మ అందించారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేతి వృత్తుల వారికి ఉపాధి అవకాశాలు కల్పిస్తూ అనేక పథకాలను ప్రవేశ పెట్టి ప్రోత్సహి స్తున్నారన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేతి వృత్తుల వారికి సామాజిక, ఆర్థిక రాజకీయం గా గుర్తిం పును కల్పిస్తు న్నామని పేర్కొ న్నారు. ప్రభుత్వం అందిస్తు న్న సంక్షేమ పథకాలను సద్విని యోగం చేసుకోవాలని సూచి ంచారు. ఆయా కార్యక్ర మాల్లో పలువురు ప్రజా ప్రతినిధులు, వైసీపీ నేతలు పాల్గొన్నారు.










02ATP27_02ATP27.qxd 17-09-2023 PM 10:19 Page 1



## చంద్రబాబు కోసం చర్చిలో ప్రార్థనలు చేపట్టిన ఉమామహేశ్వరనాయుడు



ప్రార్థనలు చేస్తున్న ఉమా మహేశ్వర్‌నాయుడు

**కళ్యాణదుర్గం టౌన్, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త**

చంద్రబాబుకోసం కళ్యాణదుర్గం నియోకజవర్గ టిడిపి ఇన్‌చార్జ్ మాదినేని ఉమామహేశ్వర్‌నాయుడు ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థన చేపట్టారు. ఆదివారం అనంతపురం జిల్లా, కళ్యాణదుర్గం పట్టణ సమీపంలో దొడగట్ట రోడ్డులో ఉన్న చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. నిజాయితీ పరుడిగా ఉంటూ మచ్చలేని చంద్రబాబునాయుడును రాజకీయ కుట్రతో జైలుకు పంపించడం దుర్మార్గమైన చర్య అన్నారు. ఆదివారం చంద్రబాబునాయుడు కోసం ప్రత్యేక ప్రార్థనలతోపాటు ప్రతి ఒక్కరూ బాబుకు మేము సైతం అంటూ ఉద్యమిస్తూ ముందుకు వస్తున్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మట్టి వినాయకులు పంపిణీ చేసిన సన్‌రైజర్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్



మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్న కరస్పాండెంట్ మారెన్న

**బెలుగుప్ప, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త**

మండల కేంద్రంలో మట్టి వినాయకులను సన్‌రైజర్స్ స్కూల్ ఇంగ్లీష్ మీడియం కరస్పాండెంట్ మారెన్న, ఉత్తమ ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్ ఆధ్వర్యంలో అవార్డు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ మారెన్న, వేణుగోపాల్ మాట్లాడుతూ.. మట్టి వినాయకులు ఎంతో సాంప్రదాయకంగా ఉంటాయని, వాగుల్లోకి, చెరువుల్లోకి వేసినా కూడా మట్టికరిగిపోతుందని తెలిపారు ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ వినాయక విగ్రహాలు పర్యవరణాన్ని దెబ్బతీస్తాయని, కాబట్టి ప్రతి ఒక్కరూ మట్టి విగ్రహాలను ఉపయోగించుకోవాలని తెలిపారు. వచ్చిన వారికి ఉచితంగా వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విశ్రాంతి ఉపాధ్యాయులు పర్వతప్ప, నాగవేణి, రషీదు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## జిల్లా కన్స్యూమర్ ప్రొటెక్షన్‌కౌన్సిల్ సభ్యులుగా చల్లాకిషోర్ చౌదరి నియామకం



సివిల్ సప్లై జిల్లా కలెక్టర్ నితిన్‌గార్గ్‌తో చల్లాకిషోర్ చౌదరి

**కళ్యాణదుర్గం టౌన్, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త**

అనంతపురం జిల్లా కలెక్టర్ చైర్మన్‌గా వ్యవహరించే జిల్లా కన్స్యూమర్ ప్రొటెక్షన్ కౌన్సిల్ సభ్యులుగా కళ్యాణదుర్గంకు చెందిన సీనియర్ కన్స్యూమర్ ఆక్టివిస్ట్, వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టంపై ప్రజల్ని చతన్యంచ ఏయడం విశేషంగా కృషి చేసిన చల్లా కిషోర్‌చౌదరి ఎన్నికవ్వడం, ఈ నామినేటెడ్ పదవి కాలం మూడు సంవత్సరాలపాటు ఉంటుందని జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి శోభరాణి తెలిపారు. ఇలాంటి ఉత్తర్వులు చల్లా కిషోర్‌చౌదరికి అందాయని ఈ కమిటీలో ధరల నియంత్రణ, వినియోగదారుల వ్యవహారాలు, కల్తీ, మోసాలు అరికట్టె విధంగా చర్యలు ఉంటాయని సివిల్స్ సప్లైస్ కలెక్టర్ నితిన్‌గార్గ నేతృత్వం పనిచేయడం సంతోషంగా ఉంటుంది అని చల్లా కిషోర్ చౌదరి మాట్లాడుతూ.. ఇంత మంది పెద్దల కమిటీలో అవకాశం రావడం అదృష్టంగా భావిస్తూ తప్పకుండా శక్తివంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు.

## టెండర్ ద్వారా బస్‌స్టాండ్‌ను వ్యాపార దుకాణాలకు వినియోగించుకోండి



డిపోమేనేజర్ మోతిలాల్ నాయక్

**ధర్మవరం రూరల్,సెప్టెంబర్ 17,ప్రభాతవార్త:**

నియోజకవర్గ పరిధిలోని మండల కేంద్రమైన బత్తలపల్లి బస్‌స్టేషన్‌లో ఖాళిగా ఉన్న స్థలాలో వివిధ వ్యాపారాల నిమిత్తం బాడుగకు,వివిధ ప్రయోజనాలపై ఈ నెల 20వ తేదిన ధర్మవరం డిపో మేనేజర్ కార్యాలయం నందు ఉదయం 11 గంటలకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ మోతిలాల్ నాయక్ పేర్కొన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ బత్తలపల్లి బస్‌స్టేషన్‌ను 15 సంవత్సరాలు టెండర్ ద్వారా బాడుగకు ఇవ్వడానికి ఆర్టీసీ సంస్థ శ్రీకారం చుట్టామన్నారు. ఈ స్థలంలో పెట్రోల్ బంక్,ఫంక్షన్ హాల్,కాలేజీ లేదా స్కూల్,రెస్టారెంట్ లాంటి యోగ్యమైన వ్యాపారములకు అనుకూలంగా ఉంటుందని ఉత్సాహవంతులైన వ్యాపారులు నియోజకవర్గ ప్రజలు వినియోగించుకోవాల్సిందిగా ఆయన తెలిపారు. ఈ టెండర్ ఈ నెల 26వ తేదిన పూర్తి చేసిన టెండర్ ఫారంను ఈ నెల 27వ తేది ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటలలోపు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కడప కార్యాలయంలో ఏర్పాటు చేసిన టెండరు బాక్సులు వేయవలెనని తెలిపారు. ఇదే రోజు మూడు గంటలకు టెండర్ బాక్స్ తెరవబడునని తెలిపారు. ఈ అవకాశాన్ని అసక్తికల వారు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

## విష గులికలు మింగి వ్యక్తి ఆత్మహత్య



మృతి చెందిన వ్యక్తి దృశ్యం

**ధర్మవరం రూరల్,సెప్టెంబర్ 17,ప్రభాతవార్త:** పట్టణంలో సుదరయ్య నగర్‌లో నివాసం ఉంటున్న లక్ష్మిరెడ్డి లేట్ కుమారుడు చెన్నారెడ్డి (43) అనే వ్యక్తి ధర్మవరం మండలంలో రేగాటిపల్లి గ్రామ సమీపంలో 11 గంటల ప్రాంతంలో ఆశ్రమం వద్ద పొలాల్లో విష గులికలు మింగి ఆత్మహత్యకు పాల్పడినట్లు గమనించి అక్కడి స్థానికులు వారి కుటుంబ సభ్యులకు తెలిపారు. హుటాహుటినా స్థానిక ప్రభుత్వ అసుపత్రికి తరలించగా పరిస్థితి విషమంగా ఉండడంతో అక్కడి నుంచి మెరుగైన చికిత్స నిమిత్తం అనంతపురం పట్టణంలోని సవేరా అసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యులు మృతుడు మద్య మార్గంలోనే చనిపోయారని వైద్యులు తెలిపారు. పోస్టుమార్టం ధర్మవరం ప్రభుత్వ అసుపత్రికి తరలించారు. మృతినికి తల్లి,భార్య,ఇద్దరు కూతుర్లు ఉన్నారు. ఆత్మహత్యకు గల కారణాలు స్థానిక పోలీసులు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేపట్టారు.

## నూతన పెన్షన్లు పంపిణీ



మాట్లాడుతున్న వేణురెడ్డి

**హిందూపురం టౌన్, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త**

హిందూపురం మున్సిపాలిటీ పరిధిలోని 13వవార్డు ఎస్.సడ్లపల్లిలో నూతనంగా మంజూరైన పెన్షన్లను వైసిపి నాయకుడు వేణురెడ్డి చేతుల మీదుగా లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని వర్గాలకు సంక్షేమాన్ని అందించడమే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమన్నారు. నవరత్నాలు పథకం ద్వారా ప్రజలందరికి మంచి చేయడమే సిఎం ధ్యేయమని అర్హత ప్రమాణంగా ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందచేయడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్‌చైర్‌పర్సన్ ఇంద్రజ, మాజీ ఎమ్మెల్యే అబ్దుల్‌గని, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొల్లకుంటలో ఉచిత వైద్యశిబిరం



వైద్యశిబిరంలో టిడిపి నాయకులు

**హిందూపురం టౌన్, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త**

మున్సిపాలిటీ పరిధిలోని ఒకటవ వార్డు కొల్లకుంటలో ఆదివారం టిడిపి లీగల్ సెల్ జిల్లా అధ్యక్షులు శివశంకర్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. కిమ్స్ సవేరా వైద్యుల సౌజన్యంతో నిర్వహించిన వైద్య శిబిరంలో గ్రామంలోని ప్రజలకు వైద్యపరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు బికె పార్థసారధి, నియోజకవర్గం సమన్వయకర్త శ్రీనివాసరావు, అంబికా లక్ష్మినారాయణ, డిఇ రమేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రధానమంత్రి నరేంద్రమోడి జన్మదిన వేడుకలు



ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న బిజెపి నాయకులు

**చిలమత్తూరు, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త**

మండల కేంద్రంలో ఆదివారం భారత ప్రధానమంత్రి నరేంద్రమోడి 73వ జన్మదిన వేడుకలను మండల బిజెపి నాయకులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్బంగా మండల బిజెపి అధ్యక్షులు జి.మహేష్ ఆధ్వర్యంలో కనుమ శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో ప్రధాని నరేంద్రమోడి పేరు మీద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రధానమంత్రి నరేంద్రమోడి ఆయురారోగ్యాలతో వందేళ్లు జీవించాలని దేవున్ని కోరడమైందని ఆయన తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి స్థానికులకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గసభ్యులు సి.రామకృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శులు బి.శ్రీనివాసులు, లక్ష్మినారాయణప్ప, మండల బిజెవైఎం అధ్యక్షులు సంతోష్, కోడూరు శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రదీప్‌రెడ్డి ఆర్థిక సహకారంతో అన్నదానం



అన్నదానం నిర్వహిస్తున్న దృశ్యం

**లేపాక్షి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త**

మండలంలోని మామిడిమాకులపల్లి గ్రామానికి చెందిన ప్రదీప్‌రెడ్డి ఆర్థిక సహకారంతో అన్నదాన సత్రంలో పర్యాటకులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. దాదాపు ఆరు నెలలుగా దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. శని, ఆదివారాల్లో దాదాపు 1500 మంది దాకా పర్యాటకులకు అన్నదాన కార్యక్రమం జరిగింది. దాతల ఆర్థిక సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా ప్రదీప్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా పర్యాటకులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అన్నదాన కమిటీ సభ్యులు రాంప్రసాద్, మండల ఉపాధ్యక్షులు అంజనరెడ్డి, హనుమంతు, వెచ్చం రవీంద్రనాథ్, వెంకట్‌రెడ్డి, మానస, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నరేంద్రమోడి జన్మదిన వేడుకలు

**- ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించిన బిజెపి నాయకులు**



దేవాలయంలో పూజలు నిర్వహిస్తున్న బిజెపి నాయకులు

**లేపాక్షి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త**

మండల కేంద్రమైన లేపాక్షిలో మండల బిజెపి అధ్యక్షులు బద్రి ఆధ్వర్యంలో ఆదివారం ప్రధానమంత్రి నరేంద్రమోడి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి బిజెపి నాయకులు, కార్యకర్తలు మిఠాయిలు పంచుకున్నారు. అనంతరం లేపాక్షి దుర్గ, పాపనాశేశ్వర, వీరభద్రస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర ్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ దేశ ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత దేశ భద్రత కోసం ఆయన చేసిన కృషి అమోఘమన్నారు. దేశ వ్యాప్తంగా రైతుల అభ్యున్నతికి విశేషంగా కృషి చేశారన్నారు. ప్రజలకు భద్రత కల్పించడంలో తనదైన శైలిలో విశేషంగా కృషి చేయడం జరిగిందన్నారు. జి 20 సమ్మేట్లో ప్రపంచంలోనే భారత్‌కు ఒక సమున్నత స్థానం కలిగిందన్నారు. పలు దేశాలతో పలు ఒప్పందాలను కుదుర్చుకుని ప్రపంచంలో అగ్రగామి దేశంగా నిలపడానికి భారత ప్రధాని నరేంద్రమోడి చేసిన కృషి ఎనలేనిదని పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి గోవింద్‌రెడ్డి, లేపాక్షి ఇన్‌చార్జ్ నీరగంటి అంజి, సిరివరం ఇన్‌చార్జ్ నరసింహమూర్తి, సిరివరం అశ్వత్థప్ప, చెన్నకేశవప్ప, కోడిపల్లి ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

## సమన్వయ సహకారంతోనే రైల్వే అభివృద్ధి సాధ్యమవుతుంది

**- రైల్వే డివిజనల్ మేనేజర్ మనీష్ అగర్వాల్**



సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

**ధర్మవరం రూరల్,సెప్టెంబర్ 17,ప్రభాతవార్త:**

సమన్వయ సహకారంతోనే రైల్వే అభివృద్ధి సాధ్యమవుతుందని రైల్వే ప్రయాణికులలో సంతృప్తి ఉంటుందని గుంతకల్ డివిజినల్ రైల్వే మేనేజర్ (డిఆర్‌ఎం) మనీష్ అగర్వాల్ తెలిపారు. ఈ సందర్బంగా ఆదివారం మధ్యాహ్నం ఒంటిగంట నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ధర్మవరం రైల్వే స్టేషన్లో చేపడుతున్న నిర్మాణ కార్యక్రమాలను, ఆఫీసన కార్యాలయాలను, అధికారుల పనితిరును తదితర లాంటిపై వారు ఆకస్మికంగా తనిఖీ చేశారు. రైల్వేలో చేపడుతున్న నిర్మాణ పనులను త్వరిత గతిన పూర్తి చేసేలా అధికారులు,కాంట్రాక్టర్లపై పర్యవేక్షణ జరుపుతూ పూర్తి చేయాలని అదేశించారు. ఈ కార్యక్రమంలో డిఎల్-వెస్ట్ ఇంజనీర్ సాయికృష్ణ,ఆర్పిఎఫ్ సిఐ బోయ కుమార్,రైల్వే స్టేషన్ మాస్టర్ నరసింహనాయుడు,స్థానిక జిఆర్పి పోలీస్ అధికారులు,గుంతకల్ జంక్షన్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## చంద్రబాబునాయుడుకు మద్దతుగా టిడిపి నాయకుల దీక్ష

**కూడేరు, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త**

తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును అక్రమంగా అరెస్ట్ చేయడం పట్ల కూడేరులోని తహశీల్దార్ కార్యాలయం వద్ద ఆదివారం మౌనదీక్ష చేపట్టారు. ఈ దీక్షలో కూడేరు మండల తేదేపా నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ చంద్రబాబునాయుడును వైసిపి ప్రభుత్వం అక్రమంగా అరెస్ట్ చేసి జైలుకు పంపడం ఏమాత్రం సమంజసంకాదన్నారు. మఖ్యంగా కడిగిన ముత్యంగా బయటకు వచ్చి చంద్రబాబునాయుడు ప్రజల పక్షాన పోరాటం చేయడం తథ్యమన్నారు.

## ఘనంగా నరేంద్రమోడి జన్మదిన వేడుకలు

**కూడేరు, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త**

భారత ప్రధాని నరేంద్రమోడి 73వ జన్మదిన వేడుకలను ఆదివారం మండల బిజెపి నాయకులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని బ్రహ్మంగారి ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మిఠాయిలు పంచిపెట్టారు. ప్రధానమంత్రి నరేంద్రమోడి ఆయురారోగ్యాలతో నూరేళ్లు ఇలాగే పరిపాలన సాగించాలని ఆ దేవున్ని కోరుకున్నారు. అదేవిధంగా ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకాన్ని ప్రారంభించడం జరుగుతుందని ఈ పథకం వల్ల ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీలు, మధ్యతరగతి, చిన్న వ్యాపారస్తులు వ్యాపారం వృద్ధి చెందడానికి లక్ష నుండి 3 లక్షల రూపాయల వరకు లోన్ సదుపాయం కల్పించడం ఈ పథకం యొక్క ముఖ్యఉద్దేశ్యమన్నారు. ఈ పథకాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

## ప్రారంభమైన చవితి సంబరాలు

**కూడేరు, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త**

వినాయకచవితి పండుగ సంబరాలు కూడేరులో ప్రారంభమయ్యాయి. సోమవారం వినాయకచవితిని జరుపుకునేందుకు అవసరమైన పూజాసామాగ్రి కోసం వచ్చిన వారితో ఆదివారం మండల కేంద్రానికి గ్రామీణ ప్రజలు వచ్చి పూజాసామాగ్రిని కొనుగోలు చేశారు. ధరలు ఆకాశాన్ని అంటుతున్నా వినాయకునికి వడ్డించే పిండి పదార్థాల కోసం సరుకులు కొనుగోలు చేసి పండుగ జరుపుకుంటున్నారు. వివిధ రకాల పండ్లు, పత్రి, మామిడి ఆకులు, అరటి ఆకులు, చెరకుగడలను మార్కెట్‌లో గుట్టలుగా వేసి విక్రయిస్తున్నారు. మరోవైపు విగ్రహాలను కొనుగోలు చేసి వాహనాల్లో వివిధ ప్రాంతాలకు తరలివెళ్లే వారి రద్దీ సాయంత్రం ఎక్కువగా పెరిగింది.

## అక్రమ అరెస్టులతో భయపెట్టలేరు

**- టిడిపి రిలేనిరాహార దీక్షలలో టీడీపీ నాయకులు**



నిరాహార దీక్షలో పాల్గొన్న టీడీపీ నాయకులు

**రామగిరి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త**

టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టు చేస్తే భయపడే ప్రసక్తే లేదని, మరింత మనోధైర్యంతో ముందుకువెళ్తామని టిడిపి నాయకులు పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రమైన రామగిరిలో చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూరిలే దీక్షను కొనసాగించారు. ఈ సందర్భంగా హాజరైన టిడిపి నాయకులు మాట్లాడుతూ.. కక్షసాధింపుతోనే చంద్రబాబుపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని అవేవి న్యాయస్థానాలలో నిలవవని వారు పేర్కొన్నారు. మచ్చలేని నాయకుడిగా ఉన్న చంద్రబాబును



హాజరైన టీడీపీ నాయకులు, కార్యకర్తలు

ఇబ్బందులకు గురి చేయాలని సైకో జగన్ ఇలా చేయిస్తున్నారని జగన్‌కు ప్రజలే తగిన గుణపాఠం చెబుతారన్నారు. చంద్రబాబుకు మన రాష్ట్రం నుంచే కాక ఇతర రాష్ట్రాలలో కూడా మద్దతు తెలుపుతున్నారన్నారు. దీనిని బట్టి చూస్తే ఆయనకున్న ప్రజాబలం ఎలాంటిదో వైసీపీ నాయకులకు అర్థమైందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకుడు ఎల్.నారాయణ చౌదరి, బిసి సెల్ జిల్లా అధ్యక్షుడు కుంటిమద్ది రంగయ్య, మాజీ జడ్పిటిసి రామ్మూర్తినాయుడు, నాయకులు పరంధామయాదవ్, మండల కన్వీనర్, ప్రధాన కార్యదర్శి మారుతిప్రసాద్, తెలుగు యువత మండల అధ్యక్షులు లింగా శ్రీధర్‌నాయుడు, పేపర్‌శీను, శ్రీరాములునాయక్, విశ్వనాథ్, దండోరాశ్రీరాములు, మహిళ నాయకురాళ్లు సుకన్య, మాదాపురం సర్పంచు గంగమ్మ, ఎంపిటిసి శ్రీనివాసులు, చిత్తరంజన్, సుబ్బరాయుడు, పోతన్న, మాజీ సర్పంచు శ్రీనివాసులు, ముత్యాలు, ఎస్.ఆంజినేయులు, పోలేపల్లి ప్రభాకర్, దాదా, తిమ్మనాయుడు పాల్గొన్నారు.

## 19న అఖిలపక్ష సమావేశం

**పుట్టపర్తిటౌన్, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త**

పట్టణంలోని సాయి అరామం నందు ఈ నెల 19వ తేదిన అఖిలపక్ష సమావేశం నిర్వహిస్తున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ తెలిపారు. ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ రాష్ట్రంలో జరుగుతున్న అక్రమ అరెస్ట్‌లు, ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీలపై నిర్భంధ కాండకు వ్యతిరేకంగా ఆ రోజు రౌండ్‌టేబుల్ సమావేశంలో చర్చించడం జరుగుతుందన్నారు. ఉదయం 10 గంటలకు జరిగే ఈ సమావేశంలో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొనాలని, ఆ పార్టీల ప్రతినిధులు, ప్రజా స ంఘాల నాయకులు ఈ సమావేశంలో చర్చించి తగు కార్యాచరణ రూపొందించడం జరుగుతుందన్నారు. ఈ అఖిలపక్ష సమావేశానికి అందరూ హాజరు కావాలని కోరారు.

## బాబు కోసం మేముసైతం



మహాలక్ష్మమ్మ దేవాలయంలో పూజలు చేస్తున్న తమ్ముళ్ళు

**డి.హిరేహాళ్ సెప్టెంబర్ 17 ప్రభాతవార్తత**

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ తెలుగు తమ్ముళ్ళు మహాలక్ష్మమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం డి.హిరేహాళ్ మండలం ఓబుళాపురం వద్ద అమ్మవారి దేవాలయంలో తెదేపా సీనియర్ నాయకులు మహబలి ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపించి 101 కొబ్బెర



పూజల అనంతరం మాట్లాడుతున్న తెలుగు తమ్ముళ్ళు

కాయలు కొట్టారు. తమ అధినేత చంద్రబాబునాయుడు పై వైసీపీ వేసిన స్కిల్ డెవలప్‌మెంటు కేసు నిరాధారమని త్వరలోనే ఆయన అక్రమ కేసు నుండి బయటకు వచ్చేలా ఆశీర్వదించాలని వారు అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు. పూజలు అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి వైసీపీ ప్రభుత్వం టిడిపి అధినేతపై చేస్తున్న అరాచకం,అక్రమం,మోసపూరితం, తెదేపా నాయకులపై అమానుషంగా ప్రవర్తిస్తున్న తీరు చాలా బాధాకరమని వారు ప్రభుత్వతీరును ఎండగట్టారు. వైసీపీ ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధిచెప్పి రాష్ట్రం నుండి పారదోలే సమయం దగ్గర పడిందని రాష్ట్ర వ్యాప్తంగానే కాకుండ దేశవ్యాప్తంగా మానాయకుడి అక్రమ అరెస్టున నిరసన సెగలే ఇందుకు కారణమని ఇలాగే కొనసాగితే ఇక తీవ్ర నిరసనలు తప్పవని వారు ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, మరెన్న, గవి, మాకాశి సిద్దప్ప, కె.గోపాల్‌రెడ్డి, కె.ఎం.గంగిరెడ్డి, గాదిలింగప్ప, ఆదెప్ప, పాల్గొన్నారు.

## ప్రశాంతంగా వినాయక చవితి జరుపుకోవాలి...ఎస్.ఐ



శాంతి భద్రతలపై వినాయక భక్తమండలి సూచనలిస్తున్న ఎస్.ఐ.రంగడుయాదవ్

**డి.హిరేహాళ్ సెప్టెంబర్ 17 ప్రభాతవార్త**

ప్రశాంత వాతావరణంలో వినాయకచవితి జరుపుకోవాలని మండల పరిధిలోని వినాయక భక్తమండిలి సభ్యులకు ఎస్.ఐ.రంగడుయాదవ్ సూచనలిచ్చారు. ఆదివారం డి.హిరేహాళ్ మండలం మలపనగుడి గ్రామంలో తన సిబ్బందితో కలసి వినాయక భక్తమండలి సభ్యులకు శాంతిభద్రతలపై అవగాహన కల్పించారు. ప్రజలందరు పార్టీల కతీతంగా పండుగ జరుపుకోవాలని, గొడవలకు అవకాశం ఇవ్వరాదని నిభందనలు అతిక్రమిస్తే ఎంతటి వారైనా చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్.ఐ.హెచ్చరించారు. ఈ నిబందనలు మండల పరిధిలోని అన్ని గ్రామాల వినాయక భక్తిమండలి సభ్యులు, ప్రజలు పాటించి పడుగ ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఆయన తెలిపారు.

## ప్రశాంతంగా వినాయకుడి వేడుకలు నిర్వహించండి

**- పోలీసులు అప్రమత్తంగా ఉండాలి...ప్రజలు సహకరించాలి...**

**- శ్రీసత్యసాయి జిల్లా ఎస్పి ఎస్.వి.మాధవ రెడ్డి**



ఎస్పి ఎస్.వి.మాధవ రెడ్డి

**పుట్టపర్తి, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త**

వినాయ చవితి పర్వదిన వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని శ్రీసత్యసాయి జిల్లా ఎస్పి ఎస్.వి.మాధవ రెడ్డి ప్రజలను కోరారు. ముందుగా జిల్లా ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేసిన ఆయన విఘ్నేశ్వరుని ఆశీస్సులతో ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో అభివృద్ధిలో ముందడుగు వేయాలని అభిలాషించారు. గణేష్ నిమజ్జన వేడుకలు ఉత్సవాలు ఘనంగా శాంతియుతంగా జరుపుకోవాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా గణేష్ ఉత్సవ సమితి సభ్యులు అనుమతులు తీసుకొని తప్పక నిబంధనలు పాటిస్తూ విగ్రహాల ఏర్పాట్లు చేసుకోవాలని, సభాస్థలాలు, మండపాల ఏర్పాటులో నిబంధనల మేరకే నడుచుకోవాలన్నారు. వినాయకచవితి రోజు నుండి నిమజ్జనం వరకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ అధికారులు పటిష్ట భద్రతా చర్యలు తీసుకోవాలని సూచించారు. నిరంతర నిఘా ఉంచాలని, గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేందుకు ప్రజలు పోలీసులకు పూర్తిగా సహకరించాలని కోరారు.

## చంద్రబాబు త్వరగా విడుదల కావాలనిచర్చిలో ప్రత్యేక ప్రార్థనలు



చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న సామకోటి ఆదినారాయణ

**బుక్కపట్నం రూరల్, సెప్టెంబర్ 17,, ప్రభాతవార్త**

నిత్యం ప్రజాసంక్షేమం కోసం పాటు పడే మహోన్నత వ్యక్తి నారా చంద్రబాబు నాయుడు అని, ఆయనను అక్రమంగా అరెస్ట్ చేయడం సిగ్గు చేటని శ్రీసత్యసాయి జిల్లా తెదేపా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ పేర్కొన్నారు. ఆదివారం బుక్కపట్నం మండల కేంద్రంలోనిచర్చి నందు చంద్రబాబు త్వరగా బయటకు రావాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా సామకోటి ఆదినారాయణ మాట్లాడుతూ, అలనాడు స్వాతంత్ర సమరయోధులను బ్రిటీష్‌వారు ఎంత దారుణంగా బధించి హింసించారో అదే తీరిలో జగన్‌కు కూడా మన రాష్ట్రంలో వ్యవహరిస్తూ తన హింసాత్మక ప్రవృత్తిని ప్రదర్శిస్తున్నారని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు సయ్యద్‌బాషా, పుట్టపర్తినియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు లావణ్య గౌడ్, సామకోటి ఈశ్వరయ్య, సుధాకర్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉన్న వాస్తవాలు మాట్లాడితే మద్యం తాపి తిట్టిస్తారా..

### - ఇదేనా వైసీపీ ఎమ్మెల్యే వెంకటరామిరెడ్డి తీరు - టిడిపి నేతలు



మాట్లాడుతున్న టీడీపీ నేతలు

అనంతపురం, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త బ్యూరో

గుత్తి పట్టణంలో ఆదివారం పిజెఆర్ ట్రస్టు సభ్యులు విలేకరుల సమావేశం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుపై గుంతకల్ పట్టణం మున్సిపల్ కార్యాలయం ఆవరణంలో రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. అందులో భాగంగా ఆ దీక్షలో ఉన్న వారికి టిడిపి సీనియర్ నేత పిజెఆర్ ట్రస్టు అధినేత పెరుమాళ్ల జీవానందరెడ్డి సంఘీభావం తెలిపారు. అక్కడ మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఎమ్మెల్యే వెంకటరామిరెడ్డి కనుసన్నల్లో అధికారులు వ్యవహరిస్తున్నారని జిల్లాల భాగంగా రెవెన్యూ డివిజన్ గుంతకల్లుకు వచ్చిందని, ఇసుకను ఇతర రాష్ట్రాలకు అమ్ముకోవడానికి తాడిపత్రిలో ఉన్న డిఎస్పి కార్యాలయంను గుంతకల్‌కు మార్చించారని, కసాపురం కమ్మకొట్టాల గ్రామాలలో ఎస్సీ కాలనీ స్మశాన వాటికలు కబ్జా చేశారని, ఎమ్మెల్యే అనుచరుడు కొండను తవ్వి కోట్లు కుమ్ముకున్నాడని, కమిషన్ల కోసం బ్లడ్ బ్యాంక్ అని, ఉన్న వాస్తవాలు చెప్పిన జీవానందరెడ్డిపై, ఎమ్మెల్యే వెంకటరామిరెడ్డి వారి అనుచరులను ప్రోత్సహించి మద్యం తాగి తాగిన మత్తులో ఎమ్మెల్యే అనుచరులు పిజెఆర్ వ్యక్తిగత విషయాలను లేని ఆరోపణలను చెప్పడం సిగ్గు చేటన్నారు. జీవానందరెడ్డి ప్రజల కోసం పిజెఆర్ ట్రస్టు స్థాపించి అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నారన్నారు. కింది స్థాయి నుంచి ఇంత స్థాయికి వచ్చాడు అంటే ఆయన కృషి వల్లే పైకి వచ్చారని, ఇది గుర్తు పెట్టుకోవాలన్నారు. టి అమ్ముకున్న వ్యక్తి ఈ రోజు ప్రధానమంత్రి అయ్యాడని పాలు అమ్ముకున్న వ్యక్తి సేవ చేయడంలో వైసీపీ అనుచరులకు ఏమి తప్పు దొరికిందో అర్థం కావడం లేదన్నారు. జీవానందరెడ్డి గుంతకల్లు నియోజకవర్గ ప్రజల నుంచి ఒక్క రూపాయి తీసుకున్నాడని ఆధారాలతో చూపించడానికి వైసీపీ ఎమ్మెల్యే వారి అనుచరులు సిద్ధమా అని సవాల్ విసిరారు. ఎమ్మెల్యే వెంకటరామిరెడ్డి చేసిన కమిషన్లు కబ్జాలు, వీటిపై మాట్లాడలేదు. అంటే ఒప్పుకున్నట్లేనా అన్నారు. జీవానందరెడ్డిని విమర్శించే ముందు నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని లేని పక్షంలో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని మండి పడ్డారు. యంగ్ సైకో రెడ్డి పార్టీ ఎమ్మెల్యే వెంకటరామిరెడ్డి, గుంతకల్లు అభివృద్ధిని మరిచి కోట్లు దోచుకోవడంలోనే ముందున్నారన్నారు. వీటిని ఆయన అనుచరులు గుర్తుపెట్టుకోవాలన్నారు. మీ వైసీపీ కార్యకర్తలు నాయకులు, మీ ఎమ్మెల్యేను కలెక్టర్ ఆఫీసులో నిలదీస్తే వారిపై సస్పెన్షన్‌వేటు వేయడం వాస్తవం కాదన్నారు. మచ్చలేని నాయకుడు మా జీవానందరెడ్డి అన్నారు.

## పామిడి కల్లూరు పెన్నానది బ్రిడ్జి నాసిరకంగా కట్టడం వల్లేరెండు ప్రాణాలు బలి

### - టిడిపి నేతలు మారుతి వరప్రసాద్‌రెడ్డి



మాట్లాడుతున్న టీడీపీ నాయకులు

అనంతపురం, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త బ్యూరో

గుంతకల్లు నియోజకవర్గానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు పిజెఆర్ సోషల్ సర్వీస్ ట్రస్టు వ్యవస్థాకుడు పెరుమాళ్ల జీవానందరెడ్డి ఈ పేరు గుంతకల్లు ఏ కాదు జిల్లా కాదు ఇతర జిల్లాలు ఇతర రాష్ట్రాల్లో కూడా తెలియని వారంటూ ఉండరు. ఎందుకంటే ఆయన చేసిన సేవా కార్యక్రమాలే నిదర్శనం అని తేదేపా యూనిట్ ఇన్‌చార్జ్ మారుతి వరప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. పామిడి మండలం గజరాంపల్లి గ్రామంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. మారుతి వరప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ.. పెరుమాళ్ల జీవానందరెడ్డి ప్రజల కోంస నిరంతరం అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని పార్టీ కార్యక్రమాలు చేస్తూమరోవైపు యంగ్ సైకో రెడ్డి పార్టీ ఎమ్మెల్యే వెంకటరామిరెడ్డి చేసిన అక్రమాలు ఎండగడుతున్న పిజెఆర్‌పై ఎమ్మెల్యే అనుచరులు మద్యం తాగి ఆయనపై లేని ఆరోపణలు చేయడం సరికాదన్నారు. పామిడి కల్లూరు పెన్నానది బ్రిడ్జి నాసిరకంగా నిర్మించడం వల్లే అక్కడ రెండు ప్రాణాలు బలి అయ్యాయని, వెంకటరామిరెడ్డి వాటాల వల్లే నాసిరకంగా పనులు జరిగాయని, పామిడి ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ లేదు, కంప్యూటర్ లేదు, జనరేటర్ లేదు, రోడ్డు లేదు గేటు లేదు ఎలా ప్రారంభిస్తారని ప్రశ్నించారు. కమిషన్లు పూర్తి అయ్యాయనిజీవానందరెడ్డి ఉన్న వాస్తవాలు మాట్లాడితే వాటిపై స్పందించకుండా వైసీపీ ఎమ్మెల్యే అనుచరులు జీవానందరెడ్డిపై తప్పుడు ఆరోపణలుచేయడం సరికాదన్నారు. ముసలి మీసం మెలేసినంత మాత్రాన 2024లో ఎమ్మెల్యే కాలేడన్నారు. జితేంద్ర గౌడ్ చేతుల్లో ఓడిపోయిన విషయం గుర్తు చేస్తున్నా మన్నారు. పామిడి పెన్నానదిలో అక్రమంగా ఇసుక రవాణాను టిప్పర్లతో ఇతర రాష్ట్రాలకు తరలిస్తుంటే స్థానిక రైతులు ఊట కాలవలు భూగర్భజలాలు ఇంకిపోతాయని జీవానందరెడ్డిని సంప్రదించగా, రైతన్నలక ఓసం న్యాయస్థానాన్ని ఆశ్రయించి అక్రమ ఇసుక రవాణాను నిలిపివేశారన్నారు. పెన్నా నదికి ఉద్రితంగా నీరు వస్తే తాగడానికి నీరు లేక ప్రజలు అల్లాడుతుంటే జీవానందరెడ్డి ట్యాంకర్ల ద్వారా నీరు అందించారన్నారు. ఆపద అంటే అరక్షణంలో ముందుండే వ్యక్తి జీవానందరెడ్డి అన్నారు. ఎమ్మెల్యే అయ్యాక వైవిఆర్ ట్రస్టు అని పేరు పెట్టి ఆర్భాటంగా చేసుకుంటున్న నీవు నీ అనుచరులచే మా పిజెఆర్‌పై ఆరోపణలుచేపిస్తావా అన్నారు. మీ అనుచరులకు నీకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే మా జీవానందరెడ్డి చెప్పినవన్నీ వాస్తవంగా బహిరంగంగా చర్చకు మేము సిద్ధం నువ్వు సిద్ధమా అని సవాల్ విసిరారు. నీ చెంచాలు తాగి బొర్లాడుతుంటే వారితోపాటు నువ్వు కూడా అలాగే ఉంటావని ప్రజలు బహిరంగంగా చెప్పుకుంటున్నారన్నారు. ఇది కూడా నీకు తెలియదా అన్నారు. బిసి నాయకులు అయినటువంటి మాజీ ఏడిసిసి బ్యాంకు చైర్మన్ వీరా పేరు, ప్రస్తుత ఎడిసిసి బ్యాంకు చైర్మన్ పేరు శిలాఫలకాలపైన కూడా ఉండవు ఇదేనా మీరు బిసిలకు ఇచ్చే ప్రాధాన్యత అన్నారు. ఇప్పటికైనా గుర్తుపెట్టుకోండి టిడిపి సీనియర్‌నేత పిజెఆర్‌ని విమర్శించే వారికి తొందరలో తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, పిజెఆర్ ట్రస్టు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పామిడిలో రౌడీ షీటర్ల హల్‌చల్

### గుంతకల్లు ఎంఎల్‌ఏ అనుచరులమంటూ వ్యక్తిని చితకబాదిన వైనం

### ప్రాణాపాయ స్థితిలో ఉన్న బాధితునికి రక్షణ కల్పించాల్సిన పోలీసులు చేతులెత్తేసిన వైనం



దాడిలో గాయపడిన రమేష్

అనంతపురం సెప్టెంబర్ 17 ప్రభాతవార్త బ్యూరో

జిల్లా పరిధిలోని పామిడి మండలంలో ఆదివారం సాయంకాలం పామిడి ప్రజలను అల్లరిమూకలు భయభ్రాంతులకు గురిచేశారు. బాధితులు తెలిపిన వివరాల మేరయు రాజకీయ పరంగా గుంతకల్లు ఎంఎల్ఏ నారాచంద్రబాబునాయుడుపై చేసిన వ్యాఖ్యలపై తెలుగుదేశం సీనియర్ నాయకులు పెరుమాళ్ల జీవానందరెడ్డి వారికి కౌంటర్ ఇచ్చారు. ఇచ్చిన కౌంటర్ పై వారు చేసిన తప్పిదాలను కప్పిపుచ్చుకోవడానికి పామిడి మండలంలో ముఖ్య రహదారికి అనుసంధానంగా ఉన్న ఇటుకల బట్టీ సూరి అనే అల్లరి ముఠాలను ఉసిగొల్పి పెరుమాళ్ల జీవానందరెడ్డిపై వినలేని భాషలో దుర్భాసలాడుతూ వీడియోను మాధ్యమాలలో పంపాడు. పెరుమాళ్ల జీవానందరెడ్డి చేసిన తప్పేంటి మీ నాయకుడు చేసిన అక్రమాలను వెలికితీయడం పై మీరు ఇలా మాట్లాడటం మంచిదికాదని ఎగువపల్లి గ్రామానికి చెందిన రమేష్ ఆ వీడియోకి రెప్లై ఇచ్చారు. జీవానందరెడ్డి అనుచరులను భయపెట్టడానికి రమేష్‌పై కంప్లైంట్ వచ్చిందని పోలీస్‌స్టేషన్‌కు పిలిపించగా దిచక్ర వాహనంపై వస్తున్న రమేష్‌ను కాపుకాచి, కిడ్నాప్ చేసి పామిడికి సమీపంలో టిడ్కో గృహాల వద్ద చితకబాది, అక్కడ పడేసి వెళ్ళారు. విషయం తెలుసుకున్న స్నేహితులు, కుటుంబ సభ్యులకు, 100కి ఫిర్యాదు చేయడంతో విషయం తెలుసుకున్న సిఐ రాజశేఖర్ బాధితుడిని హుటాహుటిన అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి చేర్పించడం జరిగింది.

## నూతన ఆరోగ్య ఉప కేంద్రంను ప్రారంభించిన ఎమ్మెల్యే



నూతన ఆరోగ్య ఉప కేంద్రంను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే.

అనంతపురం రూరల్, సెప్టెంబర్17ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం కందుకూరు గ్రామ పంచాయితీలో నూతనంగా నిర్మించిన ఆరోగ్య ఉప కేంద్రంను రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, జెడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, మండల కన్వీనర్ గోవిందరెడ్డి, స్థానిక సర్పంచ్ ప్రశాంత్‌కుమార్, ఎంపిటిసిలు రాగే రేవతి పెద్దప్ప, వార్డు సభ్యులు, నాయకులు, అధికారులతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి పేద ప్రజల ఆరోగ్యంపై అధిక దృష్టి సాధించి ప్రతి పేద ప్రజలు ఆరోగ్యంగా జీవించడం కోసం వారికి మేరుగైన అందించలనే ఉద్యశ్యంతో ప్రతి గ్రామ సచివాలయం పరిధిలో ఒక ఆరోగ్య ఉప కేంద్రంను ఏర్పాటు చేయడం జరిగిందని కావున ప్రజలందరు ఈ అవకాశంను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గోపాల్‌రెడ్డి, నాగేశ్వరరెడ్డి, బిసి నాయకుడు ధనుంజయ యాదవ్, మండల కన్వీనర్లుపవన్, గోవిందరెడ్డి, ఎంపిపివరలక్ష్మి ఈశ్వరయ్య, వైఎస్ ఎంపిపి చియ్యేడు కృష్ణారెడ్డి, జెడ్పిటిసి చంద్రకుమార్, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ సుబ్బారెడ్డి, యూత్ కన్వీనర్ డాక్టర్ కె. శ్రీనివాసులు, జెసిఎస్ కన్వీనర్2 జయచంద్రరెడ్డి, సర్పంచ్‌లు భాస్కర్‌రెడ్డి, సావిత్రి శ్రీనివాసులు, కృష్ణయ్య, కాట ప్పగారి కృష్ణారెడ్డి, గురుప్రసాద్, ఎంపి టిసిలు కెపి, సోమశేఖర్‌రెడ్డి, సునీల్ దత్తారెడ్డి, ఉప సర్పంచ్ ఓబిలేసు, మాజీ సర్పంచ్ రాఘవరెడ్డి, వైకాపా నాయకులు లింగమయ్య, వెంకటప్ప, సచివాలయ కన్వీనర్లు రాఘవరెడ్డి, రామయ్య, చిరంజీవి, సుధీర్‌రెడ్డి, వెంకటరామిరెడ్డి, గ్రామ కమిటీ చైర్మన్ గోవర్ధన్‌రెడ్డి, వెంకటప్ప, పంచాయితీ కార్యదర్శి నరసింహారెడ్డి, మండల స్థాయి అధికారులు వై. పుల్లయ్య, శ్రీనివాసరెడ్డి, రామ్మూర్తి, నల్లప్ప, అంజినేయులు, సోమశేఖర్, మనోజ్, శశికళ, మురళికృష్ణ, సచివాలయ సిబ్బంది, వలంటర్లీ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా టిడిపి నాయకులు చేస్తున్న రిలే నిరాహార దీక్షకు జనసేన పార్టీ నాయకులు సంఘీభావం



నిరసన దీక్ష చేస్తున్న టీడీపీ నాయకులు

అనంతపురం అర్బన్, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి టిడిపి జాతీయ అధినేత నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా అనంతపురం నగరంలో ఆదివారం కలెక్టరేట్ కార్యాలయం ఎదుట అనంతపురం మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్‌చౌదరి ఆధ్వర్యంలో టిడిపి నాయకులు చేపట్టిన రిలే నిరాహార దీక్షకు జనసేన నాయకులు సంఘీభావం ప్రకటించారు. జనసేన అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ ఆదేశాల మేరకు, అనంతపురం అర్బన్ ఇన్‌చార్జ్, జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్ సూచనల మేరకు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా అనంతపురం అర్బన్ ఇన్‌చార్జ్‌పై వైకుంఠం ప్రభాకర్‌చౌదరి ఆధ్వర్యంలోనగరంలోని స్థానిక జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద చేస్తున్న టిడిపి నాయకులు చేస్తున్న రిలే నిరా హార దీక్షకు మద్దతు తెలిపిన జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భవాని, రవికుమార్, నగర అధ్యక్షులు పొదిలి బాబురావు, జిల్లా ఉపాధ్యక్షులు జయ రామిరెడ్డి, అంకె ఈశ్వరయ్య, నగర ఉపాధ్యక్షులు గ్రంధి దివాకర్, జక్కిరెడ్డి ఆదినారాయణ, కార్యదర్శిలు సంజీవరాయుడు, రాపా ధనుం జయ్, కిరణ్ కుమార్, జయమ్మ, అవుకు విజయ్‌కుమార్, ముప్పూరి కృష్ణ, నగర ప్రధాన కార్యదర్శిలు హుస్సేన్, వెంకట నారాయణ, దరాజ్ బాషా, నగర కార్యదర్శిలు కుమ్మర మురళీ, శ్రీలాల్‌స్వామి, అంజి, వెంకట రమణ, ఆకుల అశోక్, కార్యక్రమాల కమిటీ సభ్యులు సంతోష్, వెంకటేష్, మధు, చిన్న వీర మహిళలు అనసూయ, దాసరి సరిత, నా యకులు రాష్ట్ర చిరంజీవి యువత వైస్ ప్రెసిడెంట్ చలపతి, చిరు, ఎంవి. శ్రీనివాస్, సల్మాన్, శీనా, హిద్దు నజీమ్, హేమంత్, సాయి, భార్గవ్, నౌషా ద్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన రైతు భరోసా కేంద్రంను ప్రారంభించిన ఎమ్మెల్యే



నూతన రైతు భరోసా కేంద్రంను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే.

అనంతపురం రూరల్, సెప్టెంబర్17ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం కందుకూరు గ్రామ పంచాయితీలో నూతనంగా నిర్మించిన రైతు భరోసా కేంద్రంను రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, జెడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, మండల కన్వీనర్ గోవిం దరెడ్డి, స్థానిక సర్పంచ్ ప్రశాంత్‌కుమార్, ఎంపిటిసిలు రాగే రేవతి పెద్దప్ప, వార్డు సభ్యులు, నాయకులు, అధికారులతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మో హన్‌రెడ్డి రైతులపై అధిక దృష్టి సాధించి ప్రతి రైతుకు ప్రభుత్వం అందించే సంక్షేయ పథకాలు, ఎరువులు, వేరుశెనగ విత్తన కాయలు, చిరుధాన్యలు, వారికి అందించలనే ఉద్య శ్యంతో ప్రతి గ్రామ సచివాలయం పరిధీలో ఒక రైతు భరోసా కేంద్రంను ఏ ర్పాటు చేయడం జరిగిందని కావున రైతులందరు ఈ అవకాశంను సద్వి నియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గోపాల్‌రెడ్డి, నాగేశ్వరరెడ్డి, బిసి నాయకుడు ధనుంజయ యాదవ్, మండల కన్వీనర్లు పవన్, గోవిందరెడ్డి, ఎంపిపివరలక్ష్మి ఈశ్వరయ్య, వైఎస్ ఎంపిపి చియ్యేడు కృష్ణారెడ్డి, జెడ్పిటిసిచంద్రకుమార్, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ సుబ్బారెడ్డి, యూత్ కన్వీనర్ డాక్టర్ కె. శ్రీనివాసులు, జెసి ఎస్ క న్వీనర్2 జయచంద్రరెడ్డి, సర్పం చ్‌లు భాస్కర్‌రెడ్డి, సావిత్రి శ్రీనివాసులు, కృష్ణయ్య, కాటప్పగారి కృష్ణారెడ్డి, గురుప్రసాద్, ఎంపి టిసిలు కెపి, సోమశేఖర్‌రెడ్డి, సునీల్‌దత్తారెడ్డి, ఉప సర్పంచ్ ఓబిలేసు, మాజీ సర్పంచ్ రాఘవరెడ్డి, వైకాపానాయకులు లింగమయ్య, వెంకటప్ప, సచివాలయ కన్వీనర్లు రాఘవరెడ్డి, రామయ్య, చిరంజీవి, సుధీర్‌రెడ్డి, వెంకటరామిరెడ్డి, గ్రామ కమిటీ చైర్మన్ గోవర్దన్‌రెడ్డి, వెంకటప్ప, పంచాయితీ కార్యదర్శి నరసింహారెడ్డి, మండల స్థాయి అధికారులువై. పుల్ల య్య, శ్రీనివాసరెడ్డి, రామ్మూర్తి, నల్లప్ప, అంజినేయులు, సోమశేఖర్, మనో జ్, శశికళ, మురళికృష్ణ, సచివాల య సిబ్బంది, వలంటర్లీ, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పిచ్చివాన్ని పిచ్చోడు అంటే తప్పేంటి జోగి రమేష్ - జిల్లా ఉపాధ్యక్షులు అంకె ఈశ్వరయ్య



అంకె ఈశ్వరయ్య

అనంతపురం అర్బన్, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యమంత్రి వ్యవహారం చూస్తుంటే పిచ్చి పట్టిన వాడిలా ఉంది. ఈ విషయాన్ని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ప్రస్తావిస్తే అందులో తప్పేముంది జోగి రమేష్‌ను ఉద్దేశించి మాట్లాడారు. ఆదివారం ఈశ్వరయ్య విలేకరులతో మాట్లాడుతూ.. నువ్వు అసలు ఏ శాఖకు మంత్రివో నీకు తెలుసా, ఆ శాఖకు సంబంధించి ఏ రోజైనా ప్రెస్ మీట్ పెట్టావా అని జనసేన అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు అంకె ఈశ్వరయ్య ఘాటుగా స్పందించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తెలుగుదేశం పార్టీ జనసేన కలయికతో రాబోవు ఎన్నికలలో ముందుకెళ్తున్నాం అని ప్రస్తావించిన వెంటనే వైసీపీ నాయకులలో వెన్నులో వనుకు పుట్టి మంత్రులందరూ రోడ్డుపైకి వచ్చి పిచ్చి కుక్కల మాదిరి మొరుగుతున్నారని పేర్కొన్నారు. అసలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్నటువంటి మంత్రులు ఏ శాఖకు సంబంధించిన మంత్రులు ఆ శాఖ గురించి తప్ప మిగతా విషయాలు మాట్లాడతా ఉన్నారని ఆంధ్రప్రదేశ్‌లోని ప్రజల పరిస్థితి పిచ్చోడు చేతిలో రాయి మాదిరి ఉందన్నారు. జగన్ ప్రభుత్వం ఏ క్షణాన ఏ నిర్ణయం తీసుకుంటాడో అని రాష్ట్ర ప్రజలు భయపడుతున్నారన్నారు. దీన్ని బట్టి చూస్తే రాష్ట్ర ంలో ఎవరు పిచ్చోళ్లో మీకు అర్థం అవుతుందా జోగి రమేష్‌ను ఉద్దేశించి అన్నారు. రాష్ట్ర ప్రజలను కాపాడుకోవాలంటే పిచ్చోళ్లని ఇంటికి తరిమేయాలి, లేదంటే రాష్ట్ర ప్రజలే బట్టలూడదీసి కొడతారు. రాష్ట్ర ము ఖ్య మంత్రి వ్యవహారశైలి మానసిక స్థితి గమనిస్తూ ఉంటే ఒక సైకో మాదిరి ఒక పిచ్చోని మాదిరి ప్రవర్తిస్తున్నారని ప్రజలే చెబు తున్నారన్నారు. ఆరునెలల తరువాత జగన్‌మోహన్‌రెడిని ప్రజలు పిచ్చాసుపత్రికి పంపించడానికి సిద్ధంగా ఉన్నారని మండిపడటం జరిగింది.

## ఆదరణ సేవా సమాజ్ ట్రస్టు ఆధ్వర్యంలో మట్టి విగ్రహాల పంపిణీ



మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్న దృశ్యం

అనంతపురం కల్చరల్, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త

పర్యావరణాన్ని పరిరక్షించాలన్న ఉద్దేశ్యంతో ఆదరణ సేవా సమాజ్ ట్రస్టు ఆధ్వర్యంలో ఆదివారం మ ట్టి గణపయ్యలను పంపిణీ చేశా రు. ఈ సందర్భంగా 44వ డివిజ న్‌లో ప్రజలకు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కార్పో రేటర్ శాంతిసుధా, మధు సూ దన్‌గౌడ్‌ల ఆధ్వర్యంలో ఆదరణ సేవా సమాజ్ ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షులు తాడిమర్రి లాల్ బాషా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ.. విగ్రహాలు ఆకర్షనీయంగా ఉండటం కోసం ప్లాస్టరాఫ్‌పారిస్‌ను ఉప యోగిస్తారని వాటి వల్ల నీటి కాలుష్యం, వాతావరణ కాలుస్యం ఏర్పడుతుం దని, అనేక జీవరాశులకు మనుగడ అంతరాయం కలుగుతుందని కావున ప్రతి ఒక్కరూ మట్టి విగ్రహా లను ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. మట్టి విగ్రహాలను పూజించడం పర్యావరణాన్ని పరిరక్షించండి అంటూ పిలుపునిచ్చారు.

## డా.ఫిర్దోష్‌కు ఘనంగా వీడ్కోలు



డా.ఫిర్దోష్‌కు పూల బొకేను అందిస్తున్న అనంత ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి



ఫిర్దోష్‌తో తరిమెల వైద్య సిబ్బంది

శింగనమల, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త

మండల పరిధిలోని తరిమెల పిహెచ్‌సిలో పనిచేస్తున్న డాక్టర్ ఫిర్దోష్ చర్మ వ్యాధి నిపుణుని (పిజి) చేసేందుకు వెళ్తున్న సందర్భంగా ఆదివారం జిల్లా కేం ద్రంలోని విద్యుత్ కళాభారతిలో తరిమెల వైద్య సిబ్బంది ఆమెను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, అడిషనల్ డిఎం అండ్‌హెచ్‌ఓ డా. సుజాత, శిం గనమల కమ్యునిటీ హెల్త్ సెంటర్ పర్యవేక్షణ అధికారి డా. రమణా నాయక్, డా. శంకర్‌నాయక్, సిహెచ్‌ఓ శివప్ర సాద్, తరిమెల ఆసుపత్రి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఒక నియంతతో మనం పోరాడుతున్నాం

### - ప్రజాస్వామ్య వాదులంతా కదలి రావాలి - మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్‌చౌదరి

### - రిలే నిరాహార దీక్షకు మద్దతు తెలిపిన జనసేన నాయకులు



నిరసన తెలియజేస్తున్న వైకుంఠం ప్రభాకర్‌చౌదరి


అనంతపురం అర్బన్, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త

రాష్ట్రంలో ఒక నియంతతో మనం పోరాడుతున్నామని, ప్రజాస్వామ్య వాదులంతా ఏకం కావాలని అనంతపురం మాజీ శాసనసభ్యులు వైకుంఠ ంప్రభాకర్‌చౌదరి పేర్కొన్నారు. ఆదివారం బాబుకి తోడుగా ఒక నియంతపై పోరాటానికి మేము సైతం రిలే నిరాహార దీక్షలు ఐదవ రోజుకు చేరుకు న్నాయి. జనసేన నగర నాయకులు పెద్ద ఎత్తున హాజరై సంఘీభావం తెలిపా రు. అనంతరం మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్‌చౌదరి మాట్లా డు తూ.. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుపై అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపి, ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రాక్షసానందం పొందు తున్నారని, వైసీపీ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని పేర్కొన్నారు. ఈ సైకో పై పోరాటానికి వామపక్షాలతో సహా ప్రజాస్వామ్య వాదులంతా ఏకం కావాలన్నారు. త్వరలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపడుతున్నామని, జనసేనతో సహా అంతా హాజరు కావాలన్నారు. ఈ దీక్షలో క్లస్టర్ ఇన్‌చార్జ్ మార్కెట్ మహేష్, డాక్టర్ లక్ష్మిప్రసాద్, ఉమా మహేష్, బొ మ్మినేని శివ, మనోహర్, సున్నం శ్రీనివాసులు, దూదేకుల రఫీ, సురేంద్ర, రంగయ్య, శీనా నాయక్, నాగ న్న, గంగవరం బుజ్జి పాల్గొన్నా రు.

**పలువురి సంఘీభావం :** బాబుకి తోడుగా ఒక నియంతపై పోరాటానికి మేము సైతం అని పలువురు పలువురు అర్బన్ టిడిపి శ్రేణులు సంఘీభావం ప్రకటించా రు. మాజీ డిప్యూటీ మేయర్ గంపన్న, గౌస్, డిష్ నాగరాజు, సరిపూటి రమణ, నటేష్‌చౌదరి, సుధాకర్ యాదవ్, సిమెంట్ పోలన్న, పోతుల లక్ష్మినరసింహులు, నారాయణస్వామి యాదవ్, రాజారావు, వన్నూర్, గోల్ల సుధాకర్ నాయుడు, జేయం బాషా, పూల బాషా, ఇమ్రాన్, తెలుగు మహిళలు స్వప్న, విజయశ్రీరెడ్డి, సంఘ తేజశ్విని, సరళ, జానకి, కృష్ణవేని, వెంకటలక్ష్మి, వరలక్ష్మి శరీనా, హాసీనా, వసుంధర, పద్మావతి, దేవి, తదితరులు పాల్గొన్నారు.

## జోగి రమేస్ మతి భ్రమించి మాట్లాడుతున్నారు

### - జనసేన నేత భవాని రవికుమార్




భవాని రవికుమార్

అనంతపురం అర్బన్, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త

ఇష్టానుసారం పొగిడితే సీఎం జగన్‌మోహ న్‌రె డ్డికి వాస్తవానికి అతిశయోక్తికి తేడా తెలుసు కోలే కపోవచ్చు కానీ, విజ్ఞులైన రాష్ట్ర ప్రజలకు తెలి సిపోతుందని ఇంగితం కూడా లేకుండా మం త్రి జోగి రమేష్ మాట్లాడుతుండడం హాస్యాస్పదంగా ఉందని జనేన రాష్ట్ర కార్య నిర్వహణ ప్రధాన కార్యదర్శి భవాని రవికుమార్ అన్నారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ.. మంత్రి జోగి రమేష్, సీఎం జగన్‌మో హ న్‌రెడ్డి స్థాయికి పవన్ కళ్యాణ్ సరిపోరనిచేసిన వ్యాఖ్యలతో తాము ఏకీభవి స్తున్నా మన్నారు. అవినీతి అక్రమాలు ఆకృత్యాలు చేయడంలో జగన్‌మో హ న్‌రెడ్డికి దేశంలోనే ఎవరు సాటిలేరన్నారు. మరోసారిపవన్ కళ్యాణ్‌తో పోలు స్తూ జోగి రమేష్ వ్యాఖ్యలు చేస్తే ప్రజలే తరిమి తరిమి కొడతారని భవాని రవికుమార్ హెచ్చరించారు.

## చంద్రబాబుకు పెరుగుతున్న ఆదరణ చూడలేకే అక్రమ కేసులు

### - టిడిపి రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎంఎస్.రాజు



నిరసన దీక్షలో మాట్లాడుతున్న ఎంఎస్ రాజు

శింగనమల, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త

టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడుకి రాష్ట్రంలో రోజు రోజుకు పెరుగుతున్న ఆదరణ చూసి వైకాపా నేతలు, అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేశారని, టీడీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎంఎస్. రాజు పేర్కొన్నారు. బాబుకు తోడుగా 5వ రోజు మండల కేంద్రంలో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కక్షపూరితంగా కంకణం కట్టుకుని స్కిల్ డెవలప్‌మెంట్ స్కాం అంటూ చంద్రబాబును జైలుకు పంపారని తెలిపారు. రానున్న రోజుల్లో వైకాపాకు ప్రజలే బుద్ధి చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో ద్విసభ్య కమిటీ సభ్యులు ఆలం నరసనాయుడు, ముంటిమడుగు కేశవరెడ్డి, వాసాపురం బాబు, టిడిపి జిల్లా అధికార ప్రతినిధిదులు దేగల కృష్ణమూర్తి, పర్వతనేని శ్రీధర్‌బాబు, మాజీ జడ్పిటిసి ఆలం వెంకట నరస నాయుడు, చంద్రశేఖర్ నాయుడు, మాసుల్ చంద్రమోహన్, ఆ పార్టీ కన్వీనర్లు ఎర్నాగప్ప, అశోక్, పాండు, కుళ్లాయప్ప, రామాంజి, శరత్, సదాశివారెడ్డి, మల్లికా ర్జున, ఆనంద్‌మోహన్, సంజీవ రాయుడు, వేణు గోపాల్ నా యుడు, వీరభూషణ, చెంద్రా యుడు, లక్ష్మి నారాయణ, నరే ంద్ర కుమార్ యాదవ్, కోయ గూ ర పెద్దన్న, సి. వెంకటేష్, బండి వెంకట నారాయణ, లోలూ రు నారాయ ణస్వామి, ఎరిస్వామి, వడ్డే సుంకన్న తదితరులు పాల్గొన్నారు.

## బాబుకు తోడుగా నియంతతో పోరాటం

### - ద్విసభ్య కమిటీ సభ్యులు ఆలం నరసనాయుడు




నిరసన దీక్షలో టీడీపీ నేతలు

శింగనమల, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త

బాబుకు తోడుగా ఒక నియం తతో పోరాటం చేస్తున్నామని, నియోజకవర్గ ద్విసభ్య కమిటీ సభ్యులు ఆలం నరసనాయుడు, ముంటిమడుగు కేశవరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని తహశీల్దారు కార్యాలయం పక్కన బాబుతో నేను రిలేహార దీక్ష 5వ రోజు యల్లనూరు మండలం నుంచి ఆ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. చంద్రబాబు నాయుడు అవినీతి చేశాడని ఆధారాలు లేకుండా కేసు లు పెట్టి వైకాపా వారు ఆనందిస్తున్నారన్నారు. యువత ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలన్న ఉద్దేశ్యంతో గతంలో చంద్రబాబు నాయు డు స్కిల్ వెలప్‌మెంట్ కేంద్రాలను ఏర్పాటు చే సి శిక్షణ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు, ఆలం వెంకట నరస నాయుడు, పర్వతనేని శ్రీధర్‌బాబు, వాసాపురం బాబు, బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి ఆదినారాయణ, రామాంజినేయు లు, ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**CHANGE OF NAME**

I, Guduthur Rekha, R/o B-9, building no.1,kenkre Estate, cabesa Santacruz tiswadi, North Goa - 403005. In my passport bearing no.K4581477 my name was entered as Guduthur Rekha by virtue of marriage my name and address was changed as **GOPA REKHA,** W/o Gopa Gopinath, R/o 9/224, Sofia Street, Guntakal -515801, Anantapur dist. AP. Vide affidavit dated 8/9/2023 sworn before P.Babu, advocate & notary, Guntakal.

